


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

6 to 12 ఫిబ్రవరి 2022

Chief Patron : Prof. P.V.G.D.Prasad Reddy | Chief Editor : Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 సంచిక : 1 పేజీలు : 6




## విద్యార్థుల ప్రగతే వర్శిటీ ధ్యేయం

### ఏయూ వీసీ ప్రొ॥ పివిజిడి ప్రసాదరెడ్డి

విద్యార్థులకు విజ్ఞానం అందిస్తూ, దీనిని వర్తమాన సమాజానికి అనుగుణంగా అనువర్తింప చేసుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరం. వీటికి అనువైన పరిస్థితులను కల్పిస్తూ విద్యార్థుల సంపూర్ణమైన ప్రగతికి బాటలు వేయడం ఎంతో అవసరం. ఈ దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతఃకరణ శుద్ధితో పనిచేస్తోంది. భవిష్యత్తులో జ్ఞాన సంపదకు వారసులుగా, ప్రపంచ స్థాయి నాయకులుగా వీరిని మలచే ప్రయత్నం నిరంతరం జరుగుతోంది. ప్రతీ విద్యార్థి జీవితంలో మార్పును, ప్రగతిని సాకారం చేయాలనే ఏకైక లక్ష్యం మా ముందుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలకులుగా మా ప్రధాన లక్ష్యం చేరుకునే దిశగా నిరంతరం విద్యార్థులు, పరిశ్రమల నిపుణులు, అధ్యాపక సిబ్బంది, సమాజంతో అనుసంధానం చేస్తూ పనిచేస్తున్నాము. జీవిత అనుభవాలను అందిస్తూ, పరివర్తనాత్మకమైన విద్యను అందించే క్రమంలో జాతీయ స్థాయిలో రాణించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపస్ విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతోంది. ఈ ప్రయాణంలో ఎన్నో కష్ట సమయాలను, సునాయాస విజయాలను సైతం చూడటం జరిగింది. వీటిని సమాజ దృష్టితో స్వీకరిస్తూ మా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం ఎంతో కష్టపడి పనిచేస్తున్నాము. ఈ క్రమంలో ఎటువంటి అలసట, అలక్ష్యం, చింత లేకుండా సానుకూల దృక్పథం ప్రధానంగా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని ఆశిస్తూ కదులుతున్నాము. తల్లిదండ్రులు ముఖ్యంగా తమ పిల్లల సామర్థ్యాలు, బలహీనతలను - తరువాయి 3లో




ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి

వైవిధ్య వర్సిటీకి విశిష్ట రూపశిల్పి
వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి

# కట్టమంచితో తొలి అడుగు



**సిటీ ఆఫ్ డెస్టినీ అని విశాఖను ప్రకటించిన వ్యక్తి కట్టమంచి రామలింగారెడ్డి. ఆంధ్రవిశ్వవిద్యాలయ వ్యవస్థాపక ఉపకులపతి. భాషా ప్రాతిపదికన ఏర్పడిన ఆంధ్రవిశ్వవిద్యాలయమనే విత్తును వైవిధ్యత కలిగిన ఎన్నో ప్రత్యేకతలు కలబోసిన విశాఖలో ప్రాంభించిన మహోన్నత వ్యక్తి ఆయన. విద్యావేత్త, రచయిత, విమర్శకులు, రాజకీయ నాయకులు ఇలా విభిన్న పార్శ్వాలను కలిగిన మహోన్నతుడు కట్టమంచి, విశాఖను సిటీ ఆఫ్ డెస్టినీగా వ్యవహరించిన తొలి వ్యక్తి మన కట్టమంచి, నేడు దీనిని సార్ధకం చేసుకుంటూ ముందుకు వెళుతోందని విశాఖ మహానగరం, విశ్వవిఖ్యాతి గాంచిన ఆంధ్రవిశ్వవిద్యాలయం రూపశిల్పిగా నిలచిన కట్టమంచి మనిషి విశిస్టతలివే.** - ఏయూ న్యూస్



### అందరికీ విద్య కట్టమంచి స్వప్నం

'మనం పేదవాళ్లం కావచ్చు, చిచ్చగాళ్లం కానవసరం లేదు 'అని చెప్పేవారు కట్టమంచి అందరికీ విద్య అందాలనే తపనతో, ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలని నాటి పాలకులతో పోరాడారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యుడిగా పలుమార్లు ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెచ్చారు. పోరాటాల కారణంగా నాటి పాలకులు వర్సిటీ ఏర్పాటుకు అంగీకరించాల్సిన పరిస్తితి వచ్చింది. ఈ విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది.

### వర్సిటీ ఏర్పాటు ఎంతో విశిష్టం....

ఎదురుగా ఉవ్వెత్తున ఎగిసిపడే సముద్ర కెరటాలు. మరో వైపు నిశ్చలంగా నిర్మలంగా దర్శనమిచ్చే పర్వత శ్రేణి. ఈ రెంటికి నడుమ విశాల ప్రాంగణంలో నెలవైన ఆంధ్రవిశ్వవిద్యాలయం. యువతకు చెప్పకనే చెప్పే సందేశం. కెరటంగా ఉవ్వెత్తున ఎగిసే అనంత శక్తిని తనలో నింపుకుని వచ్చిన యువతను తొణకని, బెణకని మేధావిగా తీర్చిదిద్ది మేరు శిఖరంగా మలచే విశ్వవిద్యాల యం, వ్యక్తిలో మార్పులు ఇటు సముద్రం, అటు పర్వత శ్రేణి అద్దం పడతాయి. వ్యక్తి ఒక దశనుంచి మరో దశకు మారే ప్రక్రియలో ఇవి భాగంగా నిలుస్తున్నాయి. ఇంతటి ప్రత్యేకత కలిగి విశ్వవిద్యాలయం ఆంధ్రవిశ్వ విద్యాలయం, ప్రపంచంలో మరెక్కడా ఇటువంటి రెండు విభిన్న ప్రాంతాల మధ్య నెలకొన్న విశ్వవిద్యాలయం మనకు దర్శనమివ్వదు. ఇది కేవలం ఆంధ్రవిశ్వవిద్యా లయం భౌగోళిక స్వరూపానికి ఉన్న ప్రాధాన్యత మాత్రమే. దీనిని గుర్తించి, ఇక్కడ ఏర్పాటు చేయడానికి కృషిచేసిన కట్టమంచి రామలింగారెడ్డి మరెంత మహోన్నతుడో మనం అర్థం చేసుకోవాలి.

### తెలుగు భాషాభిమాని.....

పరిపాలనా దక్షుడిగా నిలచిన కట్టమంచి రామలింగారెడ్డికి తెలుగు భాషపై అమితమైన మక్కువ. ప్రాచీన తాళపత్ర గ్రంధాలను సేకరించడం, పండితులను సత్కరించడం, సాహితీ సేవ చేయడం ఆయనకు అలవాటు. తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిగా చెప్పుకునే మనోవికాసాత్మక విమర్శలకు దోహదపడ్డారు. ఆయన రచించిన ముసలమ్మ మరణం 1900 సంవత్సరంలో ముద్రితమైంది. భారత ఆర్థిక శాస్త్రం, కవిత్వ తత్వవిచారం వంటి రచనలు ఆయనలోని సాహిత్యాభిలాష, తెలుగు భాషాభిమానానికి మచ్చుతునకలు మాత్రమే. ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే ఆశయంతో కట్టమంచి రామలింగారెడ్డి చేసిన పోరాట ఫలితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం 1926 ఏప్రియల్ 26 వ తేదీన ఆవిర్భవించింది. నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపడంతో ప్రాంతాల వారీగా ప్రజలు వర్సిటీ దార్శినికులైన కట్టమంచి అన్ని వనరులు ఉన్నచోటే వర్సిటీ ఉండాలని భావించి విశాఖ కేంద్రంగా దీనిని నాటి వాల్తేరులో స్థాపించారు. తాత్కాలిక కేంద్రంగా విజయవాడలో ప్రారంభమైన ఏయూ 1929లో విశాఖకు తరలించారు. రెండవ ప్రపంచ యుద్ధసమయంలో కొద్దికాలం గుంటూరుకు తరలినా 1946 లో తిరిగి వాల్తేరుకు తరలించి శాస్వతంగా ఇక్కడే నెలకొల్పడం జరిగింది. ఆంధ్రవిశ్వ విద్యాలయం తొలుత కేవలం తెలుగు సాహిత్యం, చరిత్ర, అర్థశాస్త్రం, పాలిటిక్స్ సబ్జెక్టులు బోధిస్తూ తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. అనంతరం సైన్స్ కళాశాల భౌతిక, రసాశాన శాస్త్ర ఆనర్స్ డిగ్రీలను అందిస్తూ మలిఅడుగు వేసింది. నేడు ఆర్ట్స్ - కామర్స్, ఫార్మ, సైన్స్, న్యాయ, ఇంజనీరింగ్, మహిళా -తరువాయి 5లో

# యువత విజయ గాధల్ని లిఖించుకోవాలి

ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం అవసరం

నిరంతర అధ్యయనకారులుగా నిలవాలి

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** యువతరం తన విజయగాధలను లిఖించుకునే దిశగా పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గణితశాస్త్ర విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ నాన్‌లీనియర్ ఫంక్షనల్ అనాలసిస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గణితశాస్త్రం వైవిధ్యమైన అనువర్తనాలను కలిగి ఉందన్నారు. విజయాన్ని తమ డిఎన్‌ఏగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునే ప్రయత్నం జరగాలన్నారు.ఉద్యోగ విరమణ చేస్తున్న ఆచార్య జివి రవీంద్రనాథ్ బాబును అభినందించారు. పదవీ విరమణ అనంతరం సైతం విభాగ విద్యార్థులకు చురుకైన సేవలు అందించాలని సూచించారు. నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. సామర్థ్యాలను పెంపొందించుకోవడం, నిరంతర అధ్యయన కారులుగా నిలవడం అవసరమన్నారు. సోషల్ మీడియాలో విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు. వ్యక్తిత్వాన్ని మార్చుకునే ప్రయత్నం జరగాలన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లో యువత భాగం కావాలని ఆహ్వానించారు.

రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ నూతన జ్ఞానాన్ని పొందడానికి ప్రయత్నించాలన్నారు.ఈ రంగంలో అధునాత



ఆచార్య రవీంద్రబాబును సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

విధానాలను తెలుసుకోవాలన్నారు. సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ మేథమేటిక్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు.తద్వారా నూతన అవకాశాలు, ఆలోచనలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.వి.రవీంద్ర బాబు మాట్లాడుతూ ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ అనువర్తనాలపై సదస్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య జి.నానాజీ రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య పి.ఏ కామేశ్వరి, ఆచార్య కె.పి.ఆర్ శాస్త్రి, ఆచార్య పి.డి.ఎన్ శ్రీనివాసు, కొరియా నుంచి డాక్టర్ యోల్ జి చో, ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ ఆచార్యలు మహమ్మద్ ఇందాద్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సి.డిని వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించి, ఆచార్య రవీంద్రబాబును సత్కరించారు.





### ఆచార్య క్రిష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.క్రిష్ణమోహన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య వి.క్రిష్ణమోహన్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ కె.సమత, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య జి.రవి, డాక్టర్ జి.రవికుమార్, పాలక మండలి సభ్యులు, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు ఉద్యోగులు, పరిశోధకు లు, విద్యార్థులు తదితరులు అభినందించారు.



## విద్యార్థులను అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మశీ కళాశాల విద్యార్థినులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. వర్చువల్ విధానంలో జపాన్ ప్రభుత్వం నిర్వహించిన సకుర సైన్స్ ప్రోగ్రాంలో ఫార్మశీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో భాగస్వాములైన విద్యార్థులను వీసీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య గిరిజా శంకర్, ఏయూ జపాన్ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డివిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్‌లో ఎ.టి.ఎ.ఎల్

### ఏపీఎస్‌సిహెచ్‌సి చైర్మన్ ప్రొ॥ కె.హేమచంద్రారెడ్డి

ఏయూ న్యూస్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఐదు రోజులు ప్యాకల్టీ డవలెప్‌మెంట్ ప్రొగ్రామం జరిగింది. ఫిబ్రవరిలో 7 నుంచి 11 వరకు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్‌సిహెచ్‌సి చైర్మన్ ప్రొ॥ కె.హేమచంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. అలాగా ఏయూ వైస్‌చాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, ఐపిఆర్ చైర్ ఏయూ ప్రొఫెసర్ హెచ్.పురుషోత్తం పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఇనిస్ట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మినిస్ట్రీ ఆఫ్ హెచ్‌ఆర్‌డి, ఏఐసిటిఇ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యూకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎం.ఒ.ఇ.ఎస్ ఇన్నోవేషన్ సెల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీ ఎస్.సి.హెచ్.ఇ. ఈకార్యక్రమానికి సాకారం అందించాయి.

## ఎమిరిటస్ ప్రొఫెసర్లుగా ఆచార్య బీల సత్యనారాయణ, జి.ఎస్.ఎన్ రాజు

ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఎమిరిటస్(హానరరీ) ప్రొఫెసర్‌గా ఏయూ మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఇసిఇ) విభాగం ఎమిరిటెస్ ప్రొఫెసర్(హానరీ)గా ఏయూ మాజీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు నియమితులయ్యారు. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు. దశాబ్దాల కాలం విశ్వవిద్యాలయంలో విశిష్ట సేవలు అందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి, పరిపాలనా దక్షులుగా, ఏయూ ఉపకులపతులుగా పనిచేసిన వీరి సేవలు విశ్వవిద్యాలయానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. బోధన, పరిశోధన, పరిపాలనా రంగాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆచార్య బీల సత్యనారాయణ, ఆచార్య జి.ఎస్.ఎన్ రాజులు ఏయూ అభివృద్ధికి మరింత





తోడ్పాటు, సహకారం అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



## ఏయూను సందర్శించిన హైకోర్టు న్యాయవాది జయప్రకాష్ బాబు

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.జయప్రకాష్ బాబు గురువారం సందర్శించారు. ఈసందర్భంగా యూనివర్శిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీసీ వివరించారు. కార్యక్రమంలో అక్కరమాని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు.



ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా బాల ప్రసాద్

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్విరాన్మెంట్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు ఎస్.బాల ప్రసాద్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను ఆచార్య బాల ప్రసాదుకు అందజేసి అభినందించారు.

## ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం



ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రెక్టార్ సమత

ఏయూ న్యూస్, ఫిబ్రవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల విద్యార్థినుల హాస్టల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, గ్రీజర్లను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ప్రారంభించారు. నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు వీటిని అందుబాటు లోనికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతోందన్నారు. ఫార్మశీ బాలికల హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య క్రిష్ణమంజరి పవార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఫార్మశీ విద్యార్థినుల హాస్టల్‌ను ఏర్పాటు చేసిన ఘనత వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికే దక్కుతుంద న్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య టి.శోభశ్రీ, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల హాస్టల్ ప్రారంభం : అందుబాటులోకి అధునీకరణ భవనాలు



విద్యార్థులకు ఉపయుక్తంగా మౌళిక వసతుల కల్పన విశ్వ విద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల విద్యార్థుల హాస్టల్స్ సమత మమతలను 33లక్షలతో పూర్తిస్థాయిలో ఆధునీ కరించారు. వీటిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ న్యాయ కళాశాల వర్సిటీకి ఎంతో కీలకమన్నారు. న్యాయమూర్తులను, న్యాయకోవిదు లను ఈకళాశాల అందించిందన్నారు. న్యాయ కళాశాలలో అత్యుత్తమ బోధన సిబ్బందిని కలిగి ఉందన్నారు. విద్యార్థి దశలో జీవితం.. ఎంతో కీలమన్నారు. క్రమశిక్షణాయుతంగా యువతరం ఎదగడానికి అనువైన పరిస్థితులను కల్పించడం జరుగు తుందన్నారు. ఉపాది అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన పని చేస్తున్నామన్నారు. విద్యార్థులు తమ అవసరాలను తెలియజేస్తే వారికి అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుం దన్నారు. హాస్టల్స్లో టాయిలెట్స్ బ్లార్సు పూర్తిస్థాయిలో మార్పు చేశారు. గదుల్లో అవసరమైన మరమ్మత్తులను చేసారు. వీటిని పూర్తి స్థాయిలో



మరమ్మత్తులు చేసి విద్యార్థులకు, అందుబాటు లోనికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయ లక్ష్మి, న్యాయ కళాశాల చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ దాస్ సాతులూరి, ఆచార్య డెసీతామాణిక్యం, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు, ఆచార్య వై.అబ్బులు, ఆచార్య పేటేటి ప్రేమానందం, ఏయూ ఇంజనీర్ శంకర రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగంలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ప్రారంభించారు. ఐదు వందల లీటర్ల సామర్థ్యం కల్గిన ప్లాంట్ అని రెక్టార్ కె.సమత తెలిపారు. విద్యార్థులకు సమ్మర్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఐసిసి బ్యాంక్ స్పాన్సర్‌తో ఈ ప్లాంట్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిసి బ్యాంక్ రీజనల్ హెచ్ సేల్స్ హర్షవర్ధన్, వె నేజర్ కల్దారీశర్మ, ఫిజిక్స్ విభాగాధిపతి డిబి.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ కళాశాల చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ దాస్

ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాదరెడ్డి

# విద్యార్థుల ప్రగతే వర్సిటీ ధ్యేయం



(మొదటి పేజీ తరువాయి)

గుర్తించాల్సిన అవసరం ఉంది. వారి ఆసక్తులు, సామర్థ్యాలను తెలుసుకుని ఆ దిశగా వారికి తగిన ప్రోత్సాహం కల్పించడం ఎంతో అవసరం. అదే సమయంలో విశ్వవిద్యాలయంలో అడుగిడిన ప్రతీ విద్యార్థి విశ్వవిద్యాలయ నియమాలను, మౌళిక సూత్రాలను అర్ధంచేసుకుని, అనుసరిస్తూ తమ ఆకాంక్షలను సాకారం చేసుకునే దిశగా నడవాలని కోరుకుంటున్నాము. సమాజం నిత్యం మాకు నూతన లక్ష్యాలను నిర్దేశిస్తుంది. నిరంతరం విశ్వవిద్యాలయం ప్రగతిని కాంక్షిస్తుంది. ఈక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు సమాజ అవసరాలను, వారి ఆకాంక్షలను గుర్తింస్తూ వాటిని చేరుకునే ప్రయత్నం చేయడం ఎంతో అవసరం. సమాజంలో భాగంగా సమాజ సభ్యున్నతికి కృషి చేయడం మన కర్తవ్యంలో భాగంగా మార్చుకోవాలి. విశ్వవిద్యాలయంలో అభ్యసనం, పరిశోధన చేయడం ఎంతో విశిష్టం. ఈ దిశగా వేసే ప్రతి అడుగు ఎంతో ప్రత్యేకంగా నిలవాల్సిన అవసరం ఉంది. బోధన పరిశోధన రంగాలలో అత్యున్నత ప్రమాణాలను నిలుపుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను ప్రచురించాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలతో అనుబంధాన్ని బలోపేతం చేసుకోవడం, ఉత్పత్తుల ను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వెంచర్లు ప్రారంభించడం, మానవ అభివృద్ధికి.. పెద్దస్థాయిలో కృషి చేయడం జరుగుతోంది. ఆంధ్రవిశ్వవిద్యాల యం జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెదటి 20 స్థానాలలో నిలవడంతో పాటు, నాక్ ఏ గ్రేడ్ గుర్తింపును సాధించింది. ప్రస్తుతం 313 కి పైగా కోర్సులను అందిస్తోంది. దూరవిద్య కేంద్రం సైతం లక్షలాది మందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా విద్యను చేరువ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన జాతీయ సైన్స్ కాంగ్రేస్, ఏపి సైన్స్ కాంగ్రేస్లకు ఏయూ ఆతిధ్యం అందించింది.

విద్యార్థులు ప్రధానంగా వర్సిటీ పరిపాలనా పూర్తిస్థాయిలో జరుగుతోంది. వర్సిటీలో ఏర్పాటవుతున్న ఇంక్యుబేషన్, ఇనోవేషన్ సెంటర్లు వర్సిటీ నుంచి యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయనున్నాయి. నాస్కామ్ ఏర్పాటు చేస్తున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కేంద్రం వర్సిటీకి, అనుబంధ కళాశాలల విద్యార్థులకు సైతం ఉపయుక్తంగా నిలుస్తోంది. రాష్టంలో మరే విశ్వవిద్యాలయంలోనే లేని విధంగా పరిశోధనలకు అత్యుత్తమ కేంద్రంగా నిలచేవిధంగా ఏర్పాటవుతున్న ఫుడ్ టెస్టింగ్, జెనిటిక్, ఫార్మశీ ప్రయోగశాల సముదాయం వర్సిటీకి తలమానికం కానుంది. ఇప్పటికే ఏర్పాటైన ఐపిఆర్ చెయిర్ వర్సిటీ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపచేస్తోంది. రూసా నిధులతో ప్రారంభించిన అతర్జాతీయ బిబిఏ - ఎంబిఏ కోర్సు విభిన్న దేశాలకు వర్సిటీ ప్రతిష్టతను చాటింది. రూసాలో భాగంగా వర్సిటీ చోటుచేసుకుంటున్న ఆధునీకరణ, నిర్మాణ, అభివృద్ధి కార్యక్రమాలు వర్సిటీలో వనరుల పరిపుష్టికి ఎంతగానో ఉపకరిస్తున్నాయి. వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులతో నిర్మితమవుతున్న హాస్టల్ భవనాలు , క్రీడా మైదానాలు ఆధునీకరణ, విద్యార్థులకోసం కోసం నిర్మించ నున్న అపార్ట్మెంట్ తరహా హాస్టల్ భవనాలు విశ్వవిద్యాలయానికి కొత్త శక్తిని ఇస్తున్నాయి. బోధన, పరిశోధనలకు సమ ప్రాధాన్యం అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలను సాకారం చేసే దిశగా విశ్వవిద్యాలయం పరుగులు తీస్తోంది. ఇంజనీరింగ్లో ఆనర్స్ డిగ్రీతోపాటు కేంద్ర ప్రభుత్వం సూచించిన నూతన విద్యా విధానంలోని అనేక అంశాలను ఇప్పటికే అమలు చేస్తోంది. విలువైన మానవ వనరులను సమాజానికి అందించే గురుతన బాధ్యతను విశ్వవిద్యాలయం నిర్వర్తిస్తోంది.



## జాతీయ స్థాయిలో ఏయూ విద్యార్థుల ప్రతిభ

ఆంధ్రవిశ్వవి ద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. ప్రతిష్టాత్మకంగా యువతను ప్రోత్సహిస్తూ, వారిలోని సృజనాత్మక ఆలోచనలకు తగిన వేదికను అందించే విధంగా సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎసిపిఐ) నిర్వహించిన చునైతి 2.0 ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. వీరు నిర్వహిస్తున్న ఎస్టిక్ స్టార్టప్ ఎడ్యుమూన్ జాతీయ స్థాయిలో ఎంపికైంది. దీనికి నెక్టిన్ టెక్నాలజీ ఫండ్ -1 లో భాగంగా భారీగా ఫండింగ్ లభిస్తుంది. మూడు రౌండ్లలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ చూపి వీరు స్థానం పొందారు. దీనికి ఆర్థిక సహకారాన్ని పాంటాక్ వెంచర్స్ ఇండియా ఎల్ఎల్పి సంస్థ అభినందించారు. అందిస్తుంది. సందర్భంగా ఎడ్యుమూన్ ఎస్టాక్ స్టార్టప్ ప్రారంభించి, నిర్వహిస్తున్న ఏయూ విద్యార్థులు కాపుగంటి వికాస్, పొన్నాడ మహీధర్ను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి తన కార్యాలయంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలో పాల్గొని, విజేతలుగా నిలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నవ్య ఆలోచనలను ఆచరణలో చూపుతూ. భవిష్యత్ తరానికి ఉపయుక్తంగా దీనిని అభివృద్ధి చేయాలన్నారు. ఏయూ స్టార్టప్ సెంటర్ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ స్టేట్ యూనివర్శిటీలో 5వ స్థానం

ఆంధ్రా విశ్వవిద్యాలయం, 1926లో స్థాపించబడింది, ఇది భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్లోని విశాఖపట్నంలో ఉన్న ప్రజా విశ్వవిద్యాలయం. భారతదేశంలో టీచింగ్-కమ్-అనుబంధ మరియు రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయంగా ఆమోదించబడిన మొదటి విశ్వవిద్యాలయం. ఇంకా, విశ్వవిద్యాలయం A గ్రేడ్తో NAACచే గుర్తింపు పొందింది మరియు UGC ద్వారా దాని విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయడానికి గుర్తింపు పొందింది. NIRF 2021 ద్వారా విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం మరియు మొత్తం వర్గాల్లో వరుసగా 24 మరియు 48వ ర్యాంక్లను పొందింది. అంతేకాకుండా, ఔట్లుక్ యొక్క వార్షిక ర్యాంకింగ్ 2020 ద్వారా ఇది టాప్ పబ్లిక్ స్టేట్ యూనివర్శిటీలలో 5వ స్థానంలో ఉంది. ఇది ప్రధానంగా దాని విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచింగ్ మరియు రీసెర్చ్ ఎడ్యుకేషన్ను అందిస్తుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐదు రాజ్యాంగ కళాశాలలను కలిగి ఉంది మరియు సైన్స్, ఇంజనీరింగ్, ఆర్ట్స్, కామర్స్, ఫార్మసీ, లా మరియు ఎడ్యుకేషన్ రంగాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా మరియు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలలో 313 కోర్సులను అందిస్తోంది. యుజి, పిజి మరియు డిప్లొమా ప్రోగ్రామ్ల కోసం ఆంధ్రా యూనివర్ అడ్మిషన్ సైకిల్ సెప్టెంబర్ నెల నుండి ప్రారంభమవుతుంది. వివిధ ప్రోగ్రామ్ల కోసం ఆంధ్రా యూనివర్శిటీ దరఖాస్తు ప్రక్రియ జూలై మరియు ఆగస్టు నుండి విడుదల చేయడం ప్రారంభమవుతుంది. అన్ని UG మరియు PG ప్రోగ్రామ్లకు ప్రవేశం రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలు మరియు కౌన్సెలింగ్ ప్రక్రియల ఆధారంగా జరుగుతుంది. ఇది కాకుండా, ఆంధ్రా యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు ప్రొఫెషనల్ కోర్సులను అందించే స్కూల్ ఆఫ్ డిస్టెన్స్

## ఆరోగ్యకరమైన ఆహారం అవసరం

### హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించిన వీసీ ప్రసాద్ రెడ్డి

ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరిస్తూ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్, విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్లు సంయుక్తంగా రూపొందించిన ప్రత్యేక పోస్టర్ను ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతే ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మిస్తుందని పేర్కొన్నారు. పోస్టరులో ఆరోగ్య సంరక్షణ కోసం ఉద్దేశించిన ఉత్తమపద్దతులు యువతకు ఎంతో ఉపయుక్తమవుతాయని వీసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీమతి రాజకుమారి, విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు రాజేష్ కాటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ నేడున్న పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా టీనేజర్ల ఆహారపు అలవాట్లలో మార్పులు రావలసి ఉందని పేర్కొన్నారు. నేటి యువతీయువకుల్లో రక్తహీనత సమస్యలు ఎక్కువయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే వారి ఆహారపు అలవాట్లలో రావలసిన మార్పులు, వ్యాయామం ప్రాధాన్యతను వివరిస్తూ పోస్టరును రూపొందించినట్టు పేర్కొన్నారు. వర్సిటీ పూర్వ విద్యార్థులుగా ఉపకులపతి చేతుల మీదుగా పోస్టరును ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మెరుగైన మౌళిక వసతుల కల్పన



విశ్వ విద్యాలయంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా నిర్మిస్తున్న భవనంలో రెండు అదనపు అంతస్థుల నిర్మాణానికి పూజా కార్యక్రమంతో పనులను ప్రారంభించారు. మెత్తం 2.8 కోట్ల రూపాయల వ్యయంతో రెండు అంతస్థులను నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ ఇంజనీర్ శంకర రావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.




డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద్ రెడ్డి

## పిహెచ్డి థీసిస్ల డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభం

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** పిహెచ్ థీసిస్ల డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభం-పరిశోధన గ్రంధాలను శోధంలో ఉంచుతాం. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధన గ్రంధా (పిహెచి థీసిస్)లు డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను గుర్తించారు. ఏయూ డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీసీ సూచించిన విధంగా శోధంగ వెబ్సైట్లో పొందుపరచే విధంగా పరిశోధన గ్రంధాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతోందన్నారు.

గత కొన్ని సంవత్సరా లుగా థీసిస్ డిజిటల్ రూపంలో తీసుకురావడం జరిగింది. గతంతో జరిగిన పరిశోధన గ్రంధాలను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఏడాది కాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎన్ఆర్ఎఫ్ ర్యాంకింగ్లో ఇవన్నీ పరిగణలోకి వస్తా యన్నారు. పుస్తక రూపంలో ఉన్న పరిశోధన గ్రంధాలను పరిరక్షిం చడం ఎంతో క్లిష్టంగా మారింది. వీటిని పూర్తి స్థాయిలో సంరక్షించ డంలో భాగంగా డిజిటల్ రూపంలోకి తీసుకువస్తున్నా మన్నారు. వీటిని ఎక్కువ మందికి అందుబాటులో ఉంచడానికి సాధ్యపడ వరకు. విశిష్ట పరిశోధనలను అందరికీ అందుబాటులో ఉంచుతూ జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. గ్రంధాలయ అధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లను అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, విజయలక్ష్మి, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, కృష్ణమంజరి పవార్, డీన్లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఎన్.ఏ.డి పాల్, ఆచార్య జర్ర అప్పారావు కొనసాగుతున్నారు.

## ఏయూను సందర్శించిన నోబెల్ సాఫ్ట్ సిఈఓ

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నోబెల్సాఫ్ట్ సాఫ్ట్వేర్ సంస్థ సిఈఓ వెంకట్ యెరుబండి సందర్శించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు, ప్రగతిని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్టార్టప్స్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులను ఈ దిశగా నడిపించడంలో ఏయూతో కలసి రావాలని నోబెల్సాఫ్ట్ సిఈఓ వెంకట్ యెరుబండిని ఆహ్వానించారు. విద్యార్థులకు ఇంటర్న్షిప్లు కల్పించే దిశగా చర్చించారు. ఈ సందర్భంగా ఏయూలో నోబెల్సాఫ్ట్ పేరుతో చెయిర్ ప్రొఫెసర్ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి నోబెల్సాఫ్ట్ సిఈఓ సానుకూలంగా స్పందించారు. ప్రతిష్టాత్మకమైన ఏయూతో కలసి పనిచేస్తామన్నారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందించానికి, చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ సేల్స్ చానల్ శశి, ఏయూ ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అంగీకారం

అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి





## బాధ్యతల స్వీకరణ





**సిడిసి డీన్గా ఆచార్య సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ**

**అభినందించిన విశ్వవిద్యాలయ ఆచార్యులు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్(సిడిసి) డీన్గా ఏయూ హిందీ విభాగం సీనియర్ ఆచార్యులు ఎన్.సత్యనారాయణ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సి.ఆర్ రెడ్డి, వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సిడిసి డీన్గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య సత్యనారాయణను పూర్వ డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య సూర్య ప్రకాశ రావు, ఆచార్య ఎన్.విజయమోహన్, డాక్టర్ వి.సిద్దయ్య, డాక్టర్ పి.ప్రేమానందం,డాక్టర్ పి.సుబ్బారావు, పలువురు న్యాయవాదులు తదితరులు అభినందించారు. పలువురు ఆచార్యులు, పలువురు ప్రముఖులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, కళాశాలల ప్రతినిధులు ఆచార్య సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.






# ఏయూతో ఐఓసిఎల్ ఎంఓఏ

**చెయిర్ ప్రొఫెసర్ల మంజూరుకు అంగీకారం**

**ఏయూతో దీర్ఘకాలిక అనుబంధాన్ని కొనసాగిస్తాం**

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) మెమరాండ్ ఆఫ్ అగ్రిమెంట్ (ఎంఓఏ)ను చేసుకుంది. ఆంధ్ర విశ్వవిద్యాల యంలో ఐఓసిఎల్ పేరుతో మూ చెయిర్ ప్రొఫెసర్లు ఏర్పాటు చేయడానికి ఈ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఎస్ రాజ్ నమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐఓసీఎల్ జనర మేనేజర్ (హెస్‌ఆర్-సిఎస్‌ఆర్) జి.స్వామి నాథన్లు సంతకాలు చేశారు. అనంతరం ఒప్పం పత్రాలను రెండు సంస్థల ప్రతినిధులు పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఆర్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక లక్ష్యాలు, విశాల దృక్పధాలతో పనిచేస్తున్న ఏయూ విజన్ తమను ఆకర్షించిందన్నారు.. యువతను పరిశ్రమల అవసరా లకు అనుసంధానం చేస్తూ సిద్దం చేయాలనే దార్శనిక నిర్ణయం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన రెడ్డి ఆలోచనలు శుభపరిణామమన్నారు. ఉపాధిని పొందడానికి యువతను సిద్ధం చేయాలని మంచి ఆలోచన మెరుగైన అవకాశాలను సృష్టిస్తుంద న్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో భవిష్యత్తులో నైపుణ్య శిక్షణ సంబంధిత రంగాలలో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఐఓసిఎల్ ప్రత్యామ్నాయ ఇంధనాల దిశగా కృషిచేస్తోందన్నారు. ఏయూతో కలసి పనిచేయడానికి, దీర్ఘకాలిక అను బంధాన్ని పెంపొందించే దిశగా ఈ ఎంఓఏ ఉపకరి స్తుంద న్నారు. పౌరులను మలచే విశిష్ట కార్యక్రమా న్ని విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్నా యని అన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఐఐటి ఢిల్లీ తరహాలో ఏయూలో Annotation&Video Sign చెయిర్ ప్రొఫెసర్ విధానాన్ని ప్రారంభిచామన్నారు. 2022 చివరి నాటికి ఏయూలో 25 చెయిర్ ప్రొఫెసర్ల ఏర్పాటు లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. ఇటువంటి కార్య క్రమాల ద్వారా విద్యార్థులను పరిశ్రమలతో అను సంధానం చేయడం సాధ్యపడుతుందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాల యంలో చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలను వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాల యం తో ఎంతో నమ్మకం ఉంచి చెయిర్ ప్రొఫెసర్ల ను కేటాయించడం పట్ల ఐఓసీఎల్ యాజమాన్యా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం రాష్ట్రంలో నిబద్ధతతో నిర్దేశిత లక్ష్యాలను సాధించే విశ్వవిద్యాల యంగా ఏయూ నిలుస్తోందన్నారు. త్వరలో శతాబ్ది వేడుకలకు సిద్ధమవుతున్న ఏయూ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, డి.వి.ఆర్ మూర్తి, చల్లా రామక్రిష్ణ, ఐఓసిఎల్ అధికారులు పాల్గొన్నారు.






# సామాజిక మాధ్యమ ప్రపంచంలోకి యునైట్

**సోషల్ నెట్ వర్క్ అప్లికేషన్ యాప్‌ను ఆవిష్కరించిన వీసీ ప్రసాదరెడ్డి**





**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** సామాజిక మాధ్యమ ప్రపంచంలోకి యునైట్ సోషల్ నెట్‌వర్క్ అప్లికేషన్ యాప్‌ను ఏయూ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్యాంపస్‌లో ఉన్న డాక్టర్ వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూట్స్, యు మీట్ కిక్స్ ఫీచర్స్‌తో ఫెస్ బుక్ అప్లికేషన్ వలె విశ్వవ్యాప్త బంధాలతో కూడిన ఈ నెట్‌వర్క్ ఆదివారం నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటుంది. సోషల్ వెట్‌వర్క్ విశ్వవ్యాప్తంగా విజ్ఞానం వినోదం, క్షణాల్లో ప్రజలకు చేర్చి ఎన్నో సామాజిక ప్రగతి మార్గాలకు దోహద పడుతుందన్నారు. మారుతున్న సాంకేతిక ప్రగతికి అనుగుణంగా అనేక అప్లికేషన్స్‌ను యునైట్ నిపుణుల బృందం విశ్వానికి అందిస్తుందని ఆధునిక అప్లికేషన్స్‌తో అందుబాటులోకి వచ్చిన యునైట్ సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను రూపొందించిన బృందాన్ని ఆయన అభినందించారు. ప్రొఫెసర్ కె.తిమ్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక బంధాలను పెంచే యునైట్ అప్లికేషన్ సాంకేతిక విజ్ఞాన నిలయమైన ఆంధ్రవిశ్వ కళా పరిషత్‌లో ఆవిష్కరించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు క్రాంతి గంటా, ఉపాధ్యక్షుడు కెవి రెడ్డి, డైరెక్టర్ అండ్ సిఐవో సంధ్యా వేలూరు, డైరెక్టర్ అండ్ సిటీవో మనోహర్ తెల్లపాట్టి, డైరెక్టర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






# రిజిస్ట్రార్‌గా ఆచార్య క్రిష్ణమోహన్ నియామకం పట్ల హర్షం

**శుభాకాంక్షలు తెలిపిన అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ఏసిఎంఏ)**

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యా లయం రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.క్రిష్ణమోహన్ నియామకం పట్ల ఆంధ్రవిశ్వవిద్యాలయం అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ (ఏసిఎంఏ) హర్షం వ్యక్తం చేసింది. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమర్థత కలిగిన ఆచార్య వి.క్రిష ్ణమోహన్‌ను రిజిస్ట్రార్‌గా నియామకం చేసిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని అభినందించారు. విశ్వవిద్యాల యానికి ఉపయుక్తంగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

అసోసియేషన్ గౌరవ అద్యక్షులు, టిఎస్ఆర్-టిబికె డిగ్రీ కళాశాలల నిర్వాహకులు టి.బలరామ క్రిష్ణ మాట్లాడుతూ బోధన, పరిపాలన రంగాలలో అపార అనుభవం కలిగిన వ్యక్తిని రిజిస్ట్రార్‌గా నియమించార న్నారు. ఆచార్య క్రిష్ణమోహన్‌ను పునర్నియామకం చేస్తూ అనుమతించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ ఎస్.పి రవీంద్ర మాట్లాడుతూ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా బహుళ నైపుణ్యాలు కలిగిన వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా పనిచేయడానికి ఆచార్య క్రిష్ణమోహన్ ఆలోచనలు, మేధస్సు ఉపకరిస్తాయన్నారు. ఆచార్య క్రిష్ణమోహన్ రిజిస్ట్రార్‌గా నియామకాన్ని తామంతా స్వాగతిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ వి.రామారావు, ప్రిజమ్ కళాశాల సెక్రటరీ టి.సత్య నారాయణ రెడ్డి, పైడా విద్యా సంస్థల అధినేత పైడా క్రిష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్‌ను అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు




# ఐపిఆర్, ఐపిఆర్ఎస్‌పై ఆన్‌లైన్‌లో శిక్షణ

AU IPR IPRSపై 5 రోజుల ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. AICTE సహకారంతో విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 7 నుంచి 5 రోజులు FDP ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. ప్రోగ్రాం పోస్టర్‌ను గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డి విడుదల చేయగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఆంధ్రా యూనివర్సిటీ నాయకత్వం, వినూత్న కార్యక్రమాలను ప్రశంసించారు. దేశం యొక్క అకడమిక్ ఎక్సలెన్స్, సామాజిక-ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి IPRS యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాంతం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులను సిద్ధం చేయడానికి ప్రస్తుత FDP చాలా సమయానుకూలమని ఆయన అన్నారు. పరిశ్రమకు సిద్ధంగా ఉన్న విద్యార్థులను తయారు చేయడం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఐపిఆర్ ఉత్పత్తి, రక్షణ మరియు వాణిజ్యీకరణలో పాల్గొన్న వివిధ ప్రక్రియలను అర్థం చేసుకోవడం ముఖ్యమని, ఆంధ్రా విశ్వవిద్యాలయం నైపుణ్యంతో అవసరమైన మానవ వనరులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్ రిజిస్ట్రార్ అన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో అనేక ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేయడంతో సహా 21వ శతాబ్దంలో అవసరమైన సెట్‌లు. విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలలో IPRS యొక్క బోధనను తప్పనిసరి క్రెడిట్ కోర్సుగా ప్రవేశపెట్టింది. సమగ్ర విశ్వవిద్యాలయ IPR విధానాన్ని తీసుకువచ్చింది. IPR పాలసీ పరిశోధకులకు, అధ్యాపకులకు విశ్వవిద్యాలయం ద్వారా అన్ని పేటెంట్ దాఖలు ఖర్చులను భరించడం మరియు ఆవిష్కర్తలకు నగదు అవార్డులతో సహా వివిధ ప్రోత్సాహకాలను అందిస్తుంది. జూడర్ పియోనీ ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం డిపిఐఐటి - ఐపిఆర్ చైర్ మరియు కోఆర్డినేటర్ ఆఫ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 23 స్టేట్స్ & యుటిఎస్ నుండి 162 ఇన్‌స్టిట్యూట్‌లు/ యూనివర్శిటీల నుండి సుమారు 200 మంది అధ్యాపకులు మరియు పరిశోధకులు ఈ ప్రోగ్రామ్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఇండియన్ పేటెంట్ ఆఫీస్, IIT ఖరగ్‌పూర్, IISC, నేషనల్ లా యూనివర్శిటీలు, NRDC, CSIR, ICAR, క్లారివేట్, Questal India Ericson, Philips India మరియు Novel Patents వంటి పరిశ్రమలు, ప్రభుత్వం మరియు విద్యాసంస్థల నుండి 15 మంది సీనియర్ మరియు అనుభవజ్ఞులైన రిసోర్స్ పర్సన్‌లు ఆహ్వానించబడ్డారు. 5-రోజుల పాటు వనరుల ఉపన్యాసాల FDP అందజేస్తారు.

## ఐసెట్ కన్వీనర్‌గా ఆచార్య కిషోర్ బాబు

**ఏపి ఆర్‌సెట్ కన్వీనర్‌గా ఆచార్య డి.ఏ నాయుడు**

**ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిఐసెట్ 2022 కన్వీనర్‌గా ఏయూ అడకమిక్ డీన్, కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఎన్.కిషోర్ బాబు నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయి లో పీహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఆర్‌సెట్ 2022 కన్వీనర్‌గా ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయు డు నియమితులయ్యారు. వీరికి వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అంద జేసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అప్పగించిన బాధ్యతలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. పరీక్షల షెడ్యూల్ సిద్ధం చేసి, నియమిత కాలంలో నిర్వహించాలన్నారు. విశ్వవిద్యాల యం ప్రతిష్ట ను మరింత ఇనుమడింపచేసే విధంగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

## విశ్వ జ్ఞానవాహినిగా ఏయూ

**విస్తృత అవగాహన, జ్ఞానానికి మూక్ కోర్సులు ఉపకరిస్తాయి**

**ఏయూ నుంచి మూక్ కోర్సులు ప్రారంభం**

**ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడనుంచయినా అభ్యశించే అవకాశం**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



విభిన్న శాస్త్రీయ అంశాలపై విస్తృత అవగాహన, జ్ఞానాన్ని అందించడానికి మేసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్(మూక్) ఉపయుక్తంగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి నిర్వహించనున్న మూక్ కోర్సులను ఆయన ప్రారంభించారు. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా వీటిని ప్రారంభించారు. జాతీయ విశ్వవిద్యాలయాల తరహాలో ఏయూ మూక్ కోర్సును నిర్వహించి, పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికేషన్ అందిస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడనుంచయినా విద్యార్థులు వీటిని చేసే అవాకాశం ఉందన్నారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో పాటు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఈ తరహాలో మూక్ కోర్సులను అందిచడం జరుగుతోందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం చొరవ తీసుకుని తొలి విడతలో 10 కోర్సులను మూక్ విధానంలో అందించడం జరుగుతోందన్నారు.

**కోర్సుల వివరాలు....** గ్లోబల్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎకనామిక్స్, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొడక్షన్ ఆపరేషన్స్ అండ్ ఎస్‌సిఎం, మోడరన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ, బిజినెస్ అండ్ కార్పొరేట్ లా, హ్యూమన్ రిసోర్స్ అండ్ ఆర్గనైజేషనల్ బిహేవియర్, అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫర్ బిజినెస్, మోడరన్ బిజినెస్ ఆర్గనైజేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సులను ప్రారంభించారు. మార్చి 1 నుంచి జాబ్ రెడీనెస్ మాడ్యుల్స్, ఏప్రియల్ 1 నుంచి ఫైనాన్స్ ఫర్ నాన్ ఫైనాన్స్ ప్రొఫెషనల్స్ కోర్సులను సైతం ప్రారంభిస్తారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కట్టమంచితో తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్, ఐఏఎస్ఇ కళాశాలలతో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా అవతరించింది. వర్సిటీ తొలినాళ్లలో వర్సిటీని నడిపించడంలో ఆచార్య టి.ఆర్ శేషాద్రి, డాక్టర్.ఎస్.సూరి భగవంతం, ఆచార్య హిరేన్ ముఖర్జీ, ఆచార్య హుమయూన్ కబీర్, డాక్టర్ వి.కె.ఆర్.వి రంగారావు వంటివారిని వర్సిటీకి తీసుకువచ్చి విశిష్ట ప్రసంగాలు అందించారు . నోబెల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ ఏయూ భౌతిక శాస్త్ర విభాగంతో ఎంతో సత్సంబంధాలను కలిగి, పరిశోధన రంగంలో వర్సిటీతో కలసి పనిచేసారు . ప్రపంచం మెచ్చిన గణాంక శాస్త్ర నిపుణులు ఆచార్యసి.ఆర్ రావు ఏయూ పూర్వవిద్యార్థి. వర్సిటీకి కట్టమంచి రామలింగారెడ్డి సుదీర్ఘ కాలం ఉపకులపతిగా పనిచేసి బలమైన పునాదులను నిర్మించారు. అనంతరం వచ్చిన వి.ఎస్.క్రిష్ణ, ఎల్.బుల్లయ్య వంటి వారు తమదైన రీతిలో వర్సిటీని అభివృద్ధిపరిచారు. గత రెండు సంవత్సరాలుగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి వర్సిటీ నుంచి వర్సిటీకి సువర్ణాధ్యాయం ఉపకులపతిగా వచ్చిన నాటి ఆరంభమయ్యింది. ఒకవైపు వర్సిటీని శతాబ్దం దిశగా అడుగులు వేయిస్తూ, విపత్కర పరిస్థితుల్లో సైతం వర్సిటీని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ఎన్ఎస్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెదటి 20 స్థానాలలో నిలవడంతో పాటు, నాక్ ఏ గ్రేడ్ గుర్తింపును సాధించింది. ప్రస్తుతం 313 కి పైగా కోర్సులను అందిస్తోంది. దూరవిద్య కేంద్రం సైతం లక్షలాది మందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా విద్యను చేరువ చేస్తోంది . ప్రతిష్టాత్మకమైన జాతీయ సైన్స్ కాంగ్రేస్, ఏపి సైన్స్ కాంగ్రేస్ కు ఏయూ ఆతిధ్యం అందించింది.

### రాజీలేని తత్వం... ఆయన సొంతం...

కట్టమంచి కలలు సాకారంగా ఆవిర్భవించిన ఏయూను అభివృద్ధి చేసే బాధ్యతను తమ భుజస్కందాలపై వేసు కున్నారు. తనకు వేతనంగా ఇచ్చే రూ 2 వేలలో సగం వర్సిటీ అభివృద్ధికి విరాళంగా అందించే వారు. దేశాభివృద్ధికి ఉపక రించే విలువైన మానవ వనరులను తయారు చేయాలని నిరంతరం పరితపించి పనిచేసేవారు. ఈ ప్రక్రియలో తనకు తగిన సహకారం లభిచడం. లేదని ఉపకులపతి పదవికి రాజీనామా చేసారు. తన స్థానంలో భారత రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ను ఉపకులపతిగా తీసుకువచ్చారు. కట్టమంచి రామలింగారెడ్డి ఉపకులపతిగా ఉన్నప్పుడు లొలిస్నాతకోత్సవ ప్రసంగాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇచ్చి, వర్సిటీ నుంచి తొలి గౌరవ డాక్టరేట్ను స్వీకరించారు. సర్వేపల్లి అనంతరం రెండో పర్యాయం ఉపకులపతిగా పనిచేసిన కట్టమంచి ఏయూ ఖ్యాతిని దిగంతాలకు వ్యాపింపచేశారు. విశ్వవిద్యాలయం బోధన నియామకాలలో కేవలం ప్రతిభకు ప్రాధాన్యత ఇచ్చి విభిన్న ప్రాంతాలకు చెందిన నిపుణులకు వర్సిటీలో స్థానం కల్పించారు.

### ఆశయ సాధన దిశగా నడుద్దాం...

ఉదాత్త ఎంతో ఉద్దేశ కట్టమంచి రామలింగా 38 ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తన ఆశయాలకు ఆటంకం కలుగుతోందని తృణప్రాయంగా వీసీ పదవిని త్యజించారు. తిరిగి అదే స్థానంలో 13 సంవత్సరాలు సుదీర్ఘంగా సమర్థ సేవలను అందించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ దేశంలో ప్రముఖ విశ్వవిద్యాలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం తీర్చిదిద్దారు. దేశం నలుమూలల నుంచి నిపుణులను వర్సిటీకి తీసుకురావడంతో పాటు, విదేశీ ఆచార్యులను సైతం వర్సిటీలో ఒప్పించి పనిచేసే విధంగా చేసారు. అడుగిడి అడుగులు నేడు విశ్వవిద్యాలయంలో ప్రతీ వ్యక్తి ఆత్మావలోకనం చేసుకోవాలి. తొమ్మిదో దశాబ్దంలో శతాబ్ధం దిశ వేస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలనే ఉదాత్త ఉద్దేశంతో ప్రతీ వ్యక్తి పనిచేయాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి.

### నగరంలో నాలుగు విగ్రహాలు....

విశాఖ నగరంతో ఎంతో అనుబంధ కలిగిన కట్టమంచి రామలింగా రెడ్డికి వర్సిటీ పరిపాలనా భవనం వద్ద విగ్రహ ఏర్పాటు చేసారు. అదే విధంగా చారిత్రక భవనమైన టిఎల్ఎన్ సభామందిరం వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మరో విగ్రహాన్ని ఆవిష్కరించారు. వర్సిటీ వ్యవస్థాకప కులపతి సి.ఆర్ రెడ్డి విగ్రహం స్నాతకోత్సవ మందిరం వద్ద ఏర్పాటు చేయడం. జరిగింది. ఏయూ సిరిపురం కూడలి వద్ద నిలువెత్తు కట్టమంచి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విగ్రహాన్ని నాటి ఉపరాష్ట్రపతి యం.హిదయతుల్లా ప్రారంభించారు.



ఏయూ పరిపాలన విభాగం

# రక్షణ రంగ ఉద్యోగులకు ఎంఏ కోర్సు



**అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రారంభిస్తాం**

**స్కూల్ ఆఫ్ ఒకేషనల్ స్టడీస్, ఎంటెక్ డిఫెన్స్ టెక్నాలజీ కోర్సులను తీసుకొస్తాం**

**ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వెల్లడి**

రక్షణ రంగ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులకు ఉపయుక్తంగా ఆన్‌లైన్ విధానంలో ఎంఏ (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్) కోర్సును ప్రారంభిస్తామని వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో రక్షణ రంగాల్లో పని చేసిన పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బీఏ(హెచ్ఆర్ఎం) డిగ్రీల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. త్వరలో ఏయూలో అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రారంభిస్తామన్నారు. దీనిపై అనుమతులు కోరుతూ యూజీసీకి లేఖ రాసినట్లు చెప్పారు. అలాగే స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్, డిఫెన్స్ టెక్నాలజీలో ఎంటెక్ కోర్సులను నిర్వహించే ప్రతిపాదన ఉందన్నారు. అనుమతులు లభించిన వెంటనే వీటిని ప్రారంభిస్తామన్నారు. రక్షణ రంగాల్లో పనిచేసే సిబ్బంది విభిన్న రంగాల్లో నిష్ణాతులని, విభిన్న సాంకేతికతలు, విదేశీ ఉపకరణాలను సైతం వినియోగించే సామర్థ్యం వీరి సొంతమన్నారు. వీరి నైపుణ్యాలను పరిగణలోకి తీసుకొని, మౌఖిక పరీక్ష (వైవా) నిర్వహించి డిగ్రీలు అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరుకున్న విధంగా ఏయూ తన పరిధి, సేవలను విస్తరిస్తోందన్నారు. ప్రస్తుతం ఏపీలోని మాజీ సైనిక ఉద్యోగులకు డిగ్రీలను అందించే ప్రక్రియ ప్రారంభించామని... ఇతర రాష్ట్రాలు కోరితే ఏయూ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ బ్రి గేడియర్ వివిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం చూపిన చొరవతో మాజీ సైనిక ఉద్యోగులకు డిగ్రీలు అందించడం సాధ్యపడిందన్నారు. ఇది వారి ఉన్నత జీవితాన్ని పొందడానికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. మరిన్ని కోర్సులను నిర్వహించాలని ఏయూకు ప్రతిపాదన పంపినట్లు చెప్పారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జివి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్, డాక్టర్ ఉజ్వల్‌కుమార్ ఘటన తదితరులు పాల్గొన్నారు.



ఏయూ ఎంపిఇడి విద్యార్థులకు ట్రాక్ సూట్, బ్లాజర్‌ను వ్యాయామ విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి పంపిణీ



## సీఎం జగన్‌కి అభినందన

**ఏయూ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు**



ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం లో భాగమేనని ముఖ్యమంత్రి భావిస్తూ చేయగలిగిన నంత సహాయాన్ని ఉద్యోగు లకు చేస్తున్నారని అవుంటియా కార్యదర్శి జనరల్ డాక్టర్ జి.రవికుమార్ అన్నారు. కోవిడ్ నేపథ్యంలో ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం కొంత ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కుని సాధ్యమైనంత మేరకు వేతనాల పెంపు చేడయం పట్ల అభినందనలు తెలిపారు.



## కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో చామర్తి అనూషకు పిహెచ్‌డి అవార్డు

ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో చామర్తి అనూష పిహెచ్‌డి అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులు మీదుగా పిహెచ్‌డి ప్రొసీడింగ్ అనూష అందుకున్నారు. అనంతరం వీసీ అభినందనలు తెలిపారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు మార్గదర్శకంతో విజయవంతంగా అనూష పరిశోధన చేసారు. ఈ సందర్భంగా విభాగం ఆచార్యులు ఆచార్య పేరి సర్వేశ్వరరావు తదితరులు ప్రశంసించారు.



భౌతిక శాస్త్రంలో పరిశోధన చేసిన జి.ఉమేష్‌రెడ్డికి సర్టిఫికేట్‌ను అందజేసిన ఏయూ వీసీ ప్రసాదరెడ్డి



ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్‌కు ఫైర్ అండ్ సెక్యూర్టీ అసోషియేన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అభినందనలు



ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్‌కు విజయనగరంకు చెందిన బాలల హక్కుల రక్షణ కమిటీ ఛైర్మన్ జి.హిమబిందు అభినందనలు








# వైఎస్ఆర్ కప్ క్రికెట్ సంబరాలు

**ఆంధ్రయూనివర్శిటీ టెక్నికల్ సపోర్టు**

**వి.విజయసాయిరెడ్డి నిర్వహణలో వైఎస్సార్ కప్ క్రికెట్ పోటీలు,**

**రూ.2 కోట్ల ఖర్చుతో విశాఖ యువతకు ఇంగ్లండ్ కౌంటీ తరహాలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహణ**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురష్కరించుకొని విశాఖలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆద్వర్యంలో డిసెంబర్ నుంచి జనవరి 9 వరకు అంగరంగ వైభవంగా వైఎస్ ఆర్ కప్ మెగా క్రికెట్ టోర్నమెంట్ జరిగాయి. జనవరి 9న పోర్టు స్టేడియంలో 500వ మ్యాచ్ మరియు ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ విజయవంతంగా జరిగింది. క్రీడాకారులలోని ప్రతిభ వెలికి తీసి విశాఖ క్రీడాకారులను అంతర్జాతీయ వేదికపై చూడాలన్న లక్ష్యంతో నిర్వాహించిన వై.ఎస్.ఆర్ కప్ మెగా టోర్నమెంట్ చివరిరోజు అవార్డుల ఫంక్షన్ అంగరంగ వైభవంగా జిరిగింది. టోర్నీవిజేత ఎస్ వి ఎల్ ఎన్ టీం (89/3)కు గ్రాండ్ ఫినాలే కప్ తో పాటు పది లక్షల ప్రైజ్ మనీ చెక్ కూడా అందించారు. టోర్నీ రన్నర్ జుబేర్ న్యూకాలనీ జట్టు (42/1) జట్టుకు రన్నర్ ట్రోఫీతో పాటు 5 లక్షల ప్రైజ్ మనీ చెక్ అందజేసారు. టోర్నీలో మూడవ స్థానంలో నిలిచిన అశోక్ వారియర్స్ (37/1)జట్టుకు ట్రోఫీతో పాటు రూ 2.5 లక్షల చెక్, నాలుగోవ స్థానంలో నిలిచిన శ్రీ పెంటమాంబ (74/1)రూ 1.5 లక్షలు చెక్ అందజేసారు. పూల్ ఫైనల్ లో విజేతగా నిలిచిన ట్టుకు ట్రోఫీతో పాటు లక్ష రూపాయలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ. 50 వేలు రూపాయలు చెక్, ట్రోఫీ అందజేసారు. మొత్తం జివిఎంసి పరిధిలోని 98వార్డులకు సంబందించి 6 పూల్స్‌గా విభజించి పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పూల్ ఫైనల్ వరకు చేరుకున్న టీంలను సైతం ఉత్సాహ పరచాలన్న ఉద్దేశ్యంతో విన్నర్, రన్నర్ టీంలకు ట్రోఫీతో పాటు నగదు పురష్కారం అందించారు. అత్యంత క్రమశిక్షణ గల టీంలను ఎంపిక చేసి పూల్ ఫెయిర్ ప్లే టీం, టోర్నమెంట్ ఫెయిర్ ప్లే టీంలను అవార్డులకు అందజేసారు. పూల్ స్థాయిలో ఫెయిర్ ప్లే జట్టుకు ట్రోఫీతో పాటు రూ50 వేలు చెక్, టోర్నమెంట్ ఫెయిర్ ప్లేజట్టుకు ట్రోఫీతో పాటు రూ లక్షరూపాయల చెక్ అందజేసారు. మొత్తం ఆరు పూల్స్‌కి సంబందించి ఆరు ఫెయిర్ ప్లే జట్లు ఎంపిక చేసి అవార్డులు, నగదు పురష్కారాలను బహుకరించారు. ప్రతి పూల్ లోనూ ఉత్తమ బ్యాట్స్ మెన్ తో పాటు ఉత్తమ బౌలర్ కు ట్రోఫీ నగదు పురష్కారం అందించారు. పూల్ స్థాయిలో బెస్ట్ బ్యాట్స్ మెన్‌కు రూ 5000, బెస్ట్ బౌలర్ కు రూ5000 నగదు పురష్కారం అందించారు. టోర్నమెంట్ మొత్తానికి ఉత్తమ బ్యాట్స్ మెన్‌గా ఎంపికైన ఎస్‌విఎల్ఎన్‌టీం అటగాడు మనోజ్ కుమార్ రూ.50 వేల రూపాయలు నగదుబహుమతి,ట్రోఫీ అందజేసారు. టోర్నీ ఉత్తమ బౌలర్ గాఎంపికైన జుబేర్ న్యూకాలనీ టీం అటగాడు ఎం ఏ కుమార్ కు ట్రోఫీ తో పాటు రూ 50 నగదు బహుమతి అందజేసారు. మ్యాన్ ఆఫ్ టోర్నమెంట్ గా ఎంపికైన బోరా హేమంత్ కుమార్ కు ట్రోఫీతో పాటు రూ1 లక్ష చెక్ అందజేసారు. కేవలం విన్నర్, రన్నర్ టీంలకే కాక పూల్ ఫైనల్ స్థాయికి చేరుకున్న ప్రతి ఒక్కరికీ ట్రోఫీ, నగదు బహుమతి అందజేసి నిర్వాహకులు సంతృప్తి పరిచారు. ట్రోఫీలు, బహుమతులు అందుకున్న క్రీడాకారులు కేరింతలు, నృత్యాలు మద్య పోర్టు స్టేడియం మెగా సంబరాలు అంబరాన్ని అంటాయి. అంతకు ముందు ప్రతిష్టాత్మక జగనన్న సూపర్ స్పోర్టివ్ లక్కీ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ ను వేదికపై లక్కీడిప్ ద్వారా 6 పూల్స్ నుండి 12 మందిని ఎంపిక చేసారు. లక్కీడిప్ లోని చీటీలను జిల్లా ఇన్చార్జి మంత్రి కురసాల కన్నబాబు, క్రీడల శాఖా మంత్రి అంవంతి శ్రీనివాస్, అనకాపల్లి ఎమ్మెల్యే సత్యవతి, రాజ్యసభ సభ్యులు, టోర్నీ నిర్వాహకులు విజయసాయి రెడ్డి, జివిఎంసి మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు తీసి వేదికపై వారికి బహుమతులు అందజేసారు. లక్కీడిప్ ద్వారా ఎంపికైన వారికి వచ్చే సీజన్లు బ్రాండ్ అంబాసిడర్లగా గుర్తించడంతో పాటు ఒక్కొక్కరికీ రూ 25000 నగదు బహుమతులు అందజేసారు.

స్టేడియంలో ప్రత్యేక్షంగా 15000 మంది ప్రేక్షకులు హాజరుకావడమేకాక, క్రిక్ హీరోస్ యాప్ ద్వారా ఆదివారం నాడు జరిగిన ఫైనల్ మ్యాచ్ ను 40000 మంది వీక్షించినట్లు నిర్వాహకులు తెలిపారు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జన్, ఆంధ్రయూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, గుడివాడ అమర్ నాథ్, అదీఫ్ రాజు, నెడ్ క్యాప్ చైర్మెన్, ఉత్తర నియోజక వర్గ ఇన్చార్జ్ కేకే రాజు, పశ్చిమ నియోజ వర్గ ఇన్చార్జ్ మల్లా విజయప్రసాద్, ఎపి క్రికెట్ అసోసియేషన్ కోశాదికారి గోపినాధ్ రెడ్డి, ప్రగతిభారత్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు, నిర్వాహక బృందం సభ్యులు విజయ్ మోహన్, పల్లవి, స్టీఫెన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అవార్డుల ప్రధానోత్సం అనంతరం ఎస్‌విఎల్ఎన్ టీం సభ్యులు, క్రీడాభిమానులు ట్రోఫీని ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం టెక్నికల్ సపోర్టుతో వైఎస్సార్ క్రికెట్ కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 21 నుంచి జనవరి 9 వరకు 15 క్రీడా మైదానాల్లో 500 క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ పోటీలకు 490 క్రీడా జట్లు పాల్గొన్నాయి. 60 మంది క్వాలిఫైడ్ అంఫైర్లు బిసిసిఐ నుంచి వచ్చి మ్యాచ్‌లు నిర్వహించారు. 100 మంది ప్రొఫెషనల్ గ్రౌండ్ స్టాఫ్, 300 మంది వలంటీర్లు, 30మంది క్వాలిఫైడ్ అకాడమిక్ ఫిజికల్ డైరెక్టర్లు, 7 గురు టెక్నికల్ ఎక్స్‌పర్టులు పాల్గొని మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించారు. 490 క్రీడా జట్లుకు 7840 మంది క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కిట్లు, డ్రెస్‌లు అందజేశారు. అలాగే క్రీడాకారులకు, బ్రేక్ పాస్ట్, లంచ్, స్నాక్స్ అందజేశారు. అన్ని క్రీడా మైదానాల్లో అడిన వారికి ఈ సదుపాలు కల్పించడం పట్ల క్రీడాకారులు ఎంపీ విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిపారు.

## క్రిక్ హీరోస్ యాప్‌లో జగనన్న క్రికెట్ టోర్నమెంట్‌ను 15,66,846 మంది వ్యూస్



## సిఎం జగన్ స్ఫూర్తితో యువతకు ప్రోత్సాహం

సిఎం జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో అనుకున్న లక్ష్యం చేరుకునేందుకు ఎన్ని అవాంతరాలు ఎదురైన దీక్ష, పట్టుదలలో పలితం దక్కేవరకూ ప్రయత్నిస్తూ ఉండే గుణాన్ని యువతకు అలవాటు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురష్కరించుకొని విశాఖనగరంలో వైఎస్ ఆర్ కప్ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహించడం జరిగిందని రాజ్యసభ సభ్యులు, టోర్నీ నిర్వాహకులు విజయసాయి రెడ్డి తెలిపారు. వై.ఎస్. ఆర్.కప్ ముగింపు ఉత్సవాల్లో బాగంగా అవార్డు ప్రధానోత్సవానికి ముందు నిర్వాహక బృందం సభ్యులు ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ నిర్వాహించిన ఇంటర్వ్యూకి బదులిస్తూ లక్ష్యసాధనకోసం 3700 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడూ చేయని విదంగా రికార్డు సృష్టించి విజయం సాధించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని యుతవ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు టోర్నీని సిఎం జగన్ పుట్టిన రోజున ప్రారంభించి పాదయాత్ర ముగింపు రోజైన జనవరి 9న ముగింపు సంబంరాలు నిర్వహించామని అన్నారు. వైఎస్ ఆర్ కప్ కు యువత నుండి అనూహ్య స్పందన లభించిందని గత సంవత్సరం కంటే ఎక్కువ టీంలు పాల్గొన్నాయని 490 టీంలు ప్రస్థత సంవత్సరం పాల్గొన్నాయని అన్నారు.వైఎస్ ఆర్ కప్ ప్రతి సంవత్సరం జరుగుతుందని ఎట్టి పరిస్థితిలో ఆపేది లేదని అన్నారు. వచ్చే సీజన్ నుండి మహిళలకోసం వైఎస్ ఆర్ కప్ నిర్వహించనున్నామని అన్నారు. విశాఖనగరాన్ని క్రీడారాజధాని చేయాలన్నదే తన లక్ష్యమని అన్నారు. విశాఖ యువతకు కౌంటీ క్రికెట్ అనుభవం అందించాలన్న లక్ష్యంతో అంధ్రా యూనివర్శిటీ సంకేతిక సహకారంతో టోర్నీ ఎంత పెద్ద టోర్నీ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ పోటీలను క్రిక్ హీరోస్ యాప్ ద్వారా గత సంవత్సరం 11 లక్షల మంది వీక్షించారని ప్రస్థతం సంవత్సరం 15 దాటి వీక్షించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వైఎస్ ఆర్ కప్ టోర్నమెంట్‌కు ఉన్న క్రేజ్ అర్ధమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ వైఎస్ ఆర్ కప్ ముగింపు సంబరాలతో విశాఖనగరానికి సంక్రాంతి పండగ ముందే వచ్చిందని అన్నారు. సంక్రాంతి రోజులు సాంప్రదాయ క్రీడలు నిర్వహించడం జరుగుతుండడం సహజమని విశాఖపట్నంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి చొరవతో క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. తరుపది మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడు తూ వైఎస్ ఆర్ కప్ క్రికెట్ టోర్నమెంటు ఫలితంగా రానున్న రోజుల్లో విశాఖ క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖచ్చితంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.











Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor Prof. K.Samatha, Publisher Prof. V.Krishna Mohan, Chief Addvisor Prof. James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team : Dr.Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr.T.Vijaya Lakshmi, Mr.VVSV.Narashinham, Dr.Ch Satyanarayana. Andhra University, South Campus, Visakhapatnam, Andhra Pradesh, India. Pin: 530003. Phone : 0891-284422